# యాదగిరిగుట్టలో శాస్త్రోక్తంగా నిత్యోత్సవాలు

- చంద్రగ్రహణం సందర్భంగా సాయంత్రం ఆలయం మూసివేత



యాదగిరిగుట్టలో లక్ష్మీనర్సింహుల నిత్య తిరు కల్యాణోత్సవం జరిపిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, అక్టోబర్ 28 : యాదగిరిగుట్టలో శనివారం ఉదయం శాస్త్రోక్తంగా నిత్యోత్సవాలు నిర్వహించగా, పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట ప్రధాన, అనుబంధ, ఉపాలయాలను సాయంత్రం 4గంటలకు మూసివేశారు. శనివారం రాత్రి 1.05గంటలకు ప్రారంభమైన ఖండగ్రాస( పాక్షిక) గ్రహణం 2.22గంటలకు ముగియనుంది. శనివారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు అర గంట పాటు సుప్రభాత సేవ, బిందె తీర్థం, ఆరాధనలు నిర్వహించారు. బాల బోగం చేపట్టిన అర్చకులు నిజాభిషేకం, అలంకార సేవ, స్వామివారికి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన చేపట్టి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. స్వామి, అమ్మవార్ల సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరుకల్యాణోత్సవం ఘనంగా జరిపించారు. ఆలయ ముఖ మండపంలో సువర్ణమూర్తులకు సువర్ణ పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 3గంటలకు దేవాలయ తిరువాధన, నివేదన, శయనోత్సవం పూర్తి చేసి ఆలయాలకు ద్వారబంధనం గావించినట్లు ఆలయ ఈఓ ఎన్.గీత, ప్రధానార్చకులు నల్లన్‌థీఘళ్ లక్ష్మీనర్సింహాచార్యులు తెలిపారు. తిరిగి ఆదివారం ఉదయం ఏకకాలంలో పుష్కరిణి శుద్ధి, ఆలయ సంప్రోక్షణ, గ్రహణ సంబంధ శుద్ధి పూర్తి చేసి, సుప్రబాత కార్యక్రమం, స్వామి, అమ్మవార్ల నిత్యోత్సవాలు యథావిధిగా కొనసాగిస్తామన్నారు. పాక్షిక చంద్రగ్రహణంతో మిధున, కర్కాటక, వృశ్చిక, తులారాసి వారికి శుభప్రదమని, సింహ, ధనస్సు, మీన రాసి వారికి మద్యమం అని, మేష, వృషభ, కన్యా, మకర రాసి వారికి అదమఫలంగా ఉంటుందని ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు తెలిపారు. చంద్రగ్రహణం దృష్ట్యా సాయంత్రం బ్రేక్ దర్శనం రద్దు చేయడంతో పాటు, ఆన్‌లైన్ సేవలు నిలిపివేశారు. కల్యాణకట్ట మూసివేసి, సత్యనారాయణ స్వామి వత్రాలను 4గంటల లోపే ముగించారు. ఆలయ ప్రాంగణం భక్తుల లేక వెలవెలపోయింది. ఆలయ ప్రాంతం నిర్మానుషంగా మారింది. నిత్యం రద్దీగా కనిపించే ఆలయ తిరుమాఢవీధులు భక్తులు లేక వెలవెలబోయాయి. స్వామివారి ఖజానాకు రూ.20,79,182 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ ఎన్.గీత, అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి తెలిపారు.

### నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో 13 పేజీలతో రూపొందించిన 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు, ఈఓ ఎన్.గీత, ఎస్ఈ వసంతనాయక్, ఈఎన్‌సీలు రవీందర్‌రావు, గణపతిరెడ్డి శనివారం ఆవిష్కరించారు. నేటి నుంచి దేవస్థాన వివిధ కౌంటర్లలో విక్రయానికి అందుబాటులో ఉంటాయని ఆలయ అధికారులు తెలిపారు. ఒక్కో క్యాలెండర్‌కు రూ.100 ధర నిర్ణయించినట్లు వెల్లడించారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

# బీఆర్ఎస్ గెలుపునకు సమష్టిగా కృషి చేయాలి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 28 : బీఆర్ఎస్ గెలుపునకు శ్రేణులందరూ సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కోరారు. పట్టణంలో శనివారం ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మహిళా సెల్ పట్టణ అధ్యక్షురాలు ఎండీ.సుల్తానాతో పాటు 4మంది మైనార్టీ మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ అభివృద్ధి చేస్తున్న వారికి అండగా నిలిచి తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కిందన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజలందరికీ వివరించి కారు గుర్తుకు ఓటు వేయించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, జిల్లా నాయకులు తడక రమేశ్, అంకం పాండు, చింతకింది కిరణ్, కౌన్సిలర్లు గుండు మధు, సామల మల్లారెడ్డి, కర్నాటి రవీందర్, పెద్దల చక్రపాణి, దేవరాయకుమార్, కుడికల అఖిల బలరాం, కో ఆప్షన్ సభ్యులు నుస్రత్ సుల్తానా, జల్ది నర్సింహ, అజ్జు, రావుల శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గడగడపకు వివరించాలి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక



సంస్థాన్ నారాయణపురం : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 28 : బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకు వివరించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సర్వేల్ గ్రామ పంచాయతీ పరిధిలోని నాగవారిగూడెం గ్రామానికి చెందిన 20కాంగ్రెస్ కుటుంబాల వారు ఎమ్మెల్యే సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తునన్నారని తెలిపారు. మునుగోడులో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నె ఇంద్రసేన రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, బీఆర్ఎస్వీ మునుగోడు అధ్యక్షుడు నలపరాజు రమేశ్, జిల్లా నాయకులు సత్తిరెడ్డి, వీరమళ్ల వెంకటేశం, శ్రీధర్‌రెడ్డి, సీతరాంరెడ్డి, కట్టెల సత్తయ్య పాల్గొన్నారు.

### ప్రతిపక్షాలకు డిపాజిట్లు గల్లంతు

చండూరు : వచ్చే ఎన్నికలో ప్రతిపక్షాలకు డిపాజిట్లు గల్లంతవుతాయని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న ఆధ్వర్యంలో మండలంలోని కస్తాల గ్రామ బీజేపీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం మునుగోడులో జరుగుతున్న అభివృద్ధి చూసి యువత బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఆకారపు గణేశ్, గుండమల్ల సంపత్, లేదండ్ల సైదులు, భూతం అమర్, గుండమల్ల సనత్, బండి అఖిల్, లేదండ్ల శివ, గుండమల్ల సంజిత్, బత్తుల ప్రవీణ్, బరిగల సైదులు, అనిమళ్ల శ్రీను తో పాటు మరో 40 మంది చేరారు. కార్యక్రమంలో కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి, గ్రామ శాఖ సభ్యులు మెండు ద్రౌపతమ్మ, గుండమల్ల శ్రీనివాసులు, ఊరుగుండ్ల వెంకన్న, మాజీ ఎంపీటీసీ గుండమల్ల వెంకటేశం, దోటి శ్రీనివాసులు, బొమ్మరబోయిన వెంకటేశం, మెండు బ్రహ్మానందరెడ్డి, మెరుగు అంజయ్య, జాల వెంకటేశం, ఆకారపు రవి, జాల రామకృష్ణ, బొమ్మరబోయిన యాదగిరి, చొప్పరి లింగస్వామి పాల్గొన్నారు.



గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

# ప్రజా ఆశీర్వాద సభకు 80వేల మందికి పైనే..

- డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి
- పలు మండలాల నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

యాదగిరిగుట్ట, అక్టోబర్ 28 : ఆలేరులో ఆదివారం నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు 80వేల మందికి పైనే తరలిస్తామని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యే సభకు సకల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పట్టణంలోని స్వగృహంలో శనివారం ఆయన సమక్షంలో తుర్కపల్లి మండలంలోని వెల్పుపల్లి (గుజ్జవానికుంట) గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రమేశ్‌నాయక్, భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో 50మంది, ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధమల్ల రవి, చాడ సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో 50మంది, బొమ్మలరామారం మండలంలోని తిమ్మాపురంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని అంజయ్య, మల్లయ్య ఆధ్వర్యంలో 100మంది, తుర్కపల్లి మండలంలోని దత్తాయిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ యువ మోర్చా మాజీ మండలాధ్యక్షుడు సందీప్‌శర్మ, బీజేపీ సీనియర్ నాయకులు ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో 50మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గొంగిడి సునీత భారీ మెజార్టీతో గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బీకూ నాయక్, బీఆర్ఎస్ ఆలేరు మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్‌యాదవ్, కొలనుపాక సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డమీది రవీందర్‌గౌడ్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు ర్యాకల రమేశ్‌యాదవ్, మదర్ డెయిరీ మాజీ డైరక్టర్ దొంతిరి సోమిరెడ్డి, మాజీ ఎంపీటీసీ అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మామిడాల నర్సింహులు, తిమ్మాపురం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నాయిని బాలనరసింహులు, ఉప సర్పంచ్ దండు యాదగిరి, పీఏసీఎస్ డైరెక్టర్ గుండ్లపల్లి వెంకటేశ్‌గౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కృష్ణయాదవ్, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు భరత్‌గౌడ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలుపునకు సంక్షేమ పథకాలు దోహదం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- నకిరేకల్‌లో 100మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరిక



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్, అక్టోబర్ 28 : నకిరేకల్ యువత బీఆర్ఎస్ వైపు అడుగులు వేస్తున్నదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికలో బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ పట్టణంలోని పలు వార్డుల్లోని 100మంది యువకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ యువతను ప్రోత్సహింపులో భాగంగా ఐటీ రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చారన్నారు. మున్సిపాలిటీలకు అధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్న మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నకిరేకల్ పట్టణాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను గెలిపించుకునేందుకు యువత బీఆర్ఎస్‌లో చేరారన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. కొత్త, పాత తేడా లేకుండా అందరం కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో పాలడుగు సంపత్, నర్సింగ్ మహేశ్, వంటెపాక ప్రసాద్, సమ్మెట నాగరాజు, కందికంటి భాస్కర్, నల్లగొండ కల్యాణ్, దైద ఆదిత్య, నల్లగొండ అరుణ్, జిల్లా అంజిబాబు, జావిద్, అనిల్, శివ ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, గ్రంథాలయ చైర్మన్ కొండ వినయ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు యల్లపురెడ్డి సైదిరెడ్డి, కౌన్సిలర్లు పల్లె విజయ్, చౌగోని సైదులు, నాయకులు మురారిశెట్టి కృష్ణమూర్తి, నడికుడి వెంకటేశ్వర్లు, రాచకొండ శ్రవణ్ పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్, అక్టోబర్ 28 : సీఎం కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లోని గోవిందపురంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్యాధనుంజయ్ ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా గరిడేపల్లి మండలం పొనుగోడు, కీతవారిగూడెం గ్రామాలకు చెందిన 50మంది యువకులతో పాటు హుజూర్‌నగర్‌కు చెందిన ఆరోగ్యమే మహాభాగ్యం ట్రస్టు అధ్యక్షుడు శ్రీలం వెంకన్న, వైఎస్ఆర్‌టీపీ పట్టణ యూత్ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్‌రాజు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ జనాల గుండెల్లో నిలిచి పోతారన్నారు.